పత్రికాప్రకటన                                        కాకినాడ జూన్ 18, 2018.

జిల్లాలోని ఎస్.సి, బిసి, కాపు కార్పోరేషన్, మైనార్టి కార్పోరేషన్ ద్వారా గత సంవత్సరంలో మంజూరైన యూనిట్ల అన్నింటిని లబ్ధిదారులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎస్.సి, బిసి, మైనార్టి కార్పోరేషన్, బ్యాంకర్లను జాయింట్ కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు కోర్టు హాలులో జిల్లాలోని బ్యాంకర్లు, ఎస్.సి, బిసి, కాపు, మైనార్టి కార్పోరేషన్ల అధికారులతో జాయింట్ కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో భాగంగా జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ గత సంవత్సరంలో మంజూరైన యూనిట్లకు సంబంధించిన లబ్ధిదారులకు వారం రోజులు లోగా రుణాలు చెల్లింపు చేపట్టి ఆయా యూనిట్లు గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను, ఎస్.సి, బిసి, కాపు, మైనార్టికార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే యూనిట్లు ప్రారంభించిన లబ్ధిదారులకు బ్యాంకర్లు పూర్తి స్థాయిలో సొమ్ము చెల్లించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్.సి కార్పోరేషన్ ఇడి డేవిడ్ రాజు మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 7542 యూనిట్లకు గాను 6010యూనిట్లకు సబ్సిడీతో కూడిన రుణాలు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి వర్గాలకు చెందిన లబ్ధిదారులకు రుణాలు చెల్లించడానికి ఇంటర్యూలు నిర్వహించడం జరిగిందని వారికి రుణాలు మంజూరు చేసి గ్రౌండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. బిసి కార్పోరేషన్ సమీక్షలో భాగంగా బిసి, కాపు కార్పోరేషన్ ద్వారా లబ్ధిదారులకు రుణాలు చెల్లించడం జరిగిందని ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదరణ పథకం ద్వారా బిసి లబ్ధిదారులకు 25వేలు యూనిట్లు మంజూరు లక్ష్యం కాగా ఇంతవరకు 4వేల మంది మాత్రమే ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని బిసి కార్పోరేషన్ ఇడి ఎమ్.జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ బిసి వర్గాలకు చెందిన వారికి ఆధునిక పరికరాలు పంపిణీకి అవసరమగు శిక్షణను ఇవ్వడం జరుగుతుందని అందువలన మండల అభివృద్ధి అధికారులు మండల పరిధిలోని బిసి లబ్ధిదారులను గుర్తించి వారికి ఆదరణ పథకం ద్వారా రుణాలు చెల్లించడానికి ప్రజా ప్రతినిధులు సహకారంతో ఆన్ లైన్ ద్వారా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో బిసి కార్పోరేషన్ ఇడి ఎమ్.జ్యోతి, ఎస్.సి కార్పోరేషన్ ఇడి డేవిడ్ రాజు, డిఆర్ఓ ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, మైనార్టి వెల్ఫేర్ అధికారి సునీత, జెడ్‌పి సిఇఓ ఆర్.గోవిందరావు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )